


...వచ్చీరాని వయసులో నూనూగు మీసాల ప్రాయం అది. అప్పటినుంచే నేను చిన్న చిన్న కవితలు, కథానికలు రాసేవాడిని. పదవ తరగతిలో నాకు మంచి పేరు వుంది. చదువులో మాత్రం తాబేలు నడక నడిచే వాడిని. అప్పటి నుంచే ఆడ పిల్లలంటే నాకు అమితమైన ఇష్టం కనుక క్లాస్‌లో ఆడవాళ్ళ పక్క బెంచీలో కూర్చొని, వాళ్ళను చూస్తూ కవితలకు ప్రాణం పోసేవాడిని. ఒకసారి మాస్టారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పనందున దానికి శిక్షగా చివర బెంచీపైన నన్ను నిల్చో పెట్టారు. నేను నిశ్శబ్దంగా నిలబడి వున్నాను. అప్పుడు సీత అనే అమ్మాయి, "నరసింహం చూడు ఎలా నిల్చున్నాడో, అచ్చం దిష్టి బొమ్మలా వున్నాడు కదూ! ....అంటూ ప్రక్కనవున్న అమ్మాయిలతో చెప్పి పకపకా నవ్వేసింది. సీత వేసిన




జోక్‌కు అందరూ నా వైపే చూడడంతో నాకు చాలా కోపం వచ్చింది. ఎలాగైనా సరే సీత మీద కసి సాధించాలనుకున్నాను.

ఒకోసారి అనుకోకుండా సీత స్కూల్‌కి వెళుతోంది అదే తగిన సమయం అనుకొని ఆమెకు దగ్గరగా వెళ్ళాను. సీతలో మాట్లాడాలంటే ధైర్యం చాలటంలేదు. గుండె నిబ్బరం చేసుకొని— 'సీతా ..' అన్నాను అంతే! ఆ మాటతో ఆమె వెనక్కి తిరిగి చూసే సరికి ఆమె ముఖంలోవున్న ఆకర్షణ దెబ్బకు నా నోరు మూగ బోయింది. అంతలోనే, "ఏమిటి?"... సీతదగ్గర్నుంచి వినిపించింది. ఆ మాటలో హుందా తనం వుంది. "ఆ రోజు నన్నెందుకు అల్లరి చేశావ్...." అనేశాను. "ఏ రోజూ.... ?" తెలియనట్లు ప్రశ్నించే సరికి నాకు అమితమైన కోపం వచ్చింది. మనసు స్థిమితం చేసుకొని ఆ

'నరసింహం'

రోజు జరిగిన విషయం చెప్పాను. ఆ మాటలతో ఆమె బిగ్గరగా నవ్వుతూ "అయితే ఇప్పుడేం చేస్తావ్?" అంది. "....అహఁ. నేనేం చెయ్యను, నేనేం చెయ్యను........" అనేసి పరుగెత్తుకుంటూ స్కూల్‌కి వెళ్లాను. ఆ తర్వాత క్లాసులో ఆమెను చూడాలంటే చాలా భయం వేసింది. ఆమె మాత్రం నా వైపు అమాయకంగా చూస్తుండేది. ఇలా కొన్ని రోజులు గడిచి పోయాయ్. ఈ విషయం ఒకసారి మా స్నేహితుడితో చెప్పాను. వాడికి ఏమీ అర్థంకాలేదు. నేను పదే పదే ఈ విషయం వాడిని అడగడంతో వాడికి విసుగెత్తి.... "... ఏయ్-పోవోయ్ నిన్ను చూచి ఎందుకు నవ్విందో నాకేం తెలుసు" అన్నాడు. ఆ తరువాత సీతను గురించి నేను పెద్దగా పట్టించుకో లేదు. అలా కొన్ని రోజులు గడిచేకా అనారోగ్య కారణంగా సీత పదిరోజులు స్కూల్‌కి రాలేదు. నాకు చాలా బాధేసింది. ఆ బాధలో సీతపై కోపంపోయి ఇష్టం ఎక్కువైంది. కొన్ని రోజుల తర్వాత సీత స్కూల్‌కి వచ్చింది. "సీతా ఆరోగ్యం సరిగ్గా వుందా........" మామూలుగానే అన్నాను. "ఆఁ...." వినిపించినట్లుగా జవాబు చెప్పింది. నాకు మనసు కొంచెం కుదుట పడింది. "జరిగిపోయిన పాఠాలు ఎలా నేర్చుకుంటావ్?" అన్నాను. "ఏం చేస్తాం! నాకు చెప్పేవాళ్ళు ఎవరున్నారు?" దీనంగా పలికిన మాటలకు నాకు బాధవేసి— "నేను చెప్తాను. చెప్పించుకుంటారా?" భయంతో గుండెను గుప్పెట్లో పెట్టుకుని అన్నాను.

తను ఒక్కసారిగా నా వైపు చూసింది. నాకు శరీరంలో చెమటలు పట్టాయ్. అక్కడి నుంచి పరిగెత్తుకుంటూ వెళ్ళిపోవాలనుకున్నాను. "అర్థం అయ్యేటట్లు


# డీలక్స్ వారి నవంబరు విడుదలలు

ముచ్చట గొలిపే బాపు ముఖచిత్రాలతో ఆంధ్రుల ప్రియతమ రచయిత్రి
మాదిరెడ్డి సులోచన నవలాహారం

సీరియల్‌గా కాకుండా డైరెక్టుగా వెలువడుతున్న నవల

**ఎంత ఘాటు ప్రేమయో** వెల రు. 12-50

నవంబరు 5వ తేదీ లోపు ఆర్డరు పెట్టినవారికి రు 11-00 లకే పంపగలము.

| | | | | |
|---|---|---|---|---|
| మరియు | రవిచంద్ర | వెల రు. 10-00 | బిందుపథం | రు 10-00 |
| | సుషుప్తి | 10-00 | ఎదగని మనసులు | 10-00 |
| | శ్రీమంతులు | 10-00 | | |

డీలక్సు పబ్లికేషన్స్
ఏలూరురోడ్ • విజయవాడ-520 002

చెప్తావా" అన్న సీత మాటకు కొండంత ధైర్యంవచ్చి "ఆఁ! చెప్తాను...."అన్నాను,

ఆ రోజు నుంచి ప్రతిరోజు వాళ్ళ ఇంటికి వెళ్ళి పాఠాలు చెప్పడం, ఆ రోజు హోమ్ వర్క్ పూర్తి చేసుకోవటం సహజమైంది. వాళ్ళ తల్లిదండ్రులూ ఏమీ అనుకునే వాళ్ళు కాదు. రానురాను మా పరిచయం ఎక్కువైంది, అమితమైంది; నా కథ గంగలో కలిసి పోయింది. ఒకసారి స్కూల్ రీసెస్ బెల్‌కు అందరూ చెట్లు క్రింద కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. నేను చెట్టుక్రింద నిల్చొని దూరంగావున్న సీతను 'ఇలా రా'... అన్నట్లుగా పిలవడంతో ఏమిటి....అన్నట్లు దగ్గరగా వచ్చి నిల్చున్న సీతను చూస్తున్న నేను కట్టలు తెంచుకొని ప్రవహిస్తున్న నదిలా ఆనందంతో పరవశించాను. "అక్కడ ఏం చేస్తున్నావ్" అన్నాను జవాబు చెప్పింది. "ఈ రోజు సాయంత్రం సినిమాకి వెళదాం నాతో వస్తావా...." అని అన్నాను. అంతే ఒక్కసారిగా ఆమె నా వైపు చురచురా చూసి, "హుఁ!" అని విదిలించుకొని, పరిగెత్తుకుంటూ వెళ్ళిపోయింది. ఆమె అలా ఎందుకు వెళ్ళిందో నాకు అర్థం కాలేదు. క్లాసులో కూర్చున్నా మునుపటిలాగా నా వైపు చూడలేదు. నాకు ఏమీ అర్థం కాలేదు. నాకు తెలిసినంత వరకూ ఆమెతో నేను తప్పుగా ఏమీ మాట్లాడలేదు, ప్రవర్తించ లేదు. అప్పటినుంచీ ఆమె నాతో పలకనూ లేదు. నన్ను చూసి భయపడనూ లేదు కనీసం నా వైపు చూడను కూడా లేదు.

ఇక ఆమెతో మాట్లాడ కూడదు అనుకున్నాను. ఆరోజు నుంచి నా బెంచీ మార్చి చివరి బెంచీలో ఒక్కడినే కూర్చొనే వాడిని. ఆమె ఇపుడు ఎలావుందో నాకు తెలియదు. కాని నాకు ఒకటే తెలియని అనుమానం - ఆమె అందరి ఆడపిల్లలాంటిది కాదు. ధైర్యంవున్న పిల్ల నాతో రావటం ఇష్టం లేకపోతే వెంటనే చెప్పవచ్చుగా, లేదా నేనేదైనా తప్పు మాట్లాడితే నిర్భయంగా అడగవచ్చుగా అనే సందేహం, సందేహంగానే మిగిలిపోయింది. ధైర్యం వున్న వ్యక్తి తన మనసులో మాటను దాపరికం లేకుండా ఎందుకు చెప్పలేక పోయిందా అనే సందేహం నా వూహకు అందక పోవడంవల్ల ఆ అమ్మాయి నాకు అప్పుడప్పుడు గుర్తొస్తుంటుంది. మరెవరికైనా ఈ సందేహానికి సమాధానం, ఆమె నా మీద కోపం చెందటానికి కారణం తెలుస్తుందేమో చూడండి!—

